# జర్నలిస్టు సమస్యలపై, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 04**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టు సమస్యలపై, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందజేస్తున్న సందర్భంగా, సోమవారం ఉదయం గుంటూరు జిల్లా కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో, పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ, కు గుంటూరుజిల్లా ఏపీ డబ్ల్యు జే ఎఫ్,ఏపీ బి జె ఏ , అసోసియేషన్ల ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఏపీ డబ్ల్యు జే ఎఫ్ గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ పట్నాల సాయికుమార్,వరదల మహేష్ ఏపీ బి జె ఏ గుంటూరు జిల్లా





ప్రెసిడెంట్ బోస్కు సువర్ణ బాబు,జనరల్ సెక్రటరీ కేశంశెట్టి శ్రీనివాస,రవి గుంటూరు నగర అధ్యక్షులు ప్రమోద్ జనరల్ సెక్రెటరీ షణ్ముఖ,శ్యామ్యూల్ వంశీ, పెన్ పవర్,శ్రీనివాస్,వెంకట సాయి,తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# చంద్రన్న బీమా ... కార్యకర్తల కుటుంబాలకు గొప్ప ధీమా

## పున్నారావు, పోతురాజు కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## యువనేత లోకేశ్ నాయకత్వంలో పార్టీ భవిష్యత్‌లో గొప్ప విజయాలు సాధిస్తుంది : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 04 :**

తెలుగుదేశం సైనికుల సంక్షేమం.. సంతోషానికి టీడీపీ అధినాయకత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని, ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం.. కార్యకర్తల పిల్లల యోగక్షేమాలు, చదువు సంధ్యలు చూడటంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. కార్యకర్తల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన చంద్రన్నబీమా నిజంగా లక్షలాది టీడీపీ కుటుంబాలకు గొప్ప ధీమాగా నిలుస్తోందని ప్రత్తిపాటి తెలిపారు.

**పున్నారావు, పోతురాజు కుటుంబాలకు అండగా ఉంటాం...**

ఇటీవలి కాలంలో రెండు వేర్వేరు దుర్ఘటనల్లో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రమాద బీమా పరిహార చెక్కులు అందించారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన దాసరి పున్నారావు, యడ్లపాడు మండలం మైదవోలు గ్రామవాసి పల్లపు పోతురాజులు ఇటీవల మరణించిన నేపథ్యంలో, ప్రత్తిపాటి సోమవారం వారి కుటుంబసభ్యులతో మాట్లాడి, ఒక్కో కుటుంబానికి పార్టీ అందించిన రూ.5లక్షల విలువైన చెక్కులు అందించి, వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. పార్టీ పటిష్టత, గౌరవం కోసం పాటుపడిన పున్నారావు, పోతురాజుల ఆత్మకుశాంతి కలగాలని వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని ప్రత్తిపాటి చెప్పారు.

**యువనేత లోకేశ్ సారథ్యంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుంది**

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత కార్యకర్తల బలం టీడీపీకి ఉందని, వారే పార్టీ సైన్యమని. ప్రజలకు మంచి చేయడంలో వారు నిస్వార్థంగా తమసేవలు అందిస్తారని తెలిపారు. అటువంటి కార్యకర్తల్ని ఆదుకోవాలన్న ధృఢచిత్తంతో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రమాదబీమా సౌకర్యం కల్పించారన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక పార్టీకి యువరక్తం ఎక్కించి నూతనోత్తేజం తీసుకొచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. లోకేశ్ సారథ్యంలో పార్టీ ఇటీవలే కోటిసభ్యత్వాలు పూర్తిచేసుకుందని, కోటిమంది సైన్యాన్ని నడిపించడంలో, వారి సాధకబాధకాలు తెలుసుకోవడంలో యువనేత లోకేశ్ చురుగ్గా వ్యవహరిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. సొంత సోదరుడిలా అన్నివేళల కార్యకర్తలకు అండగా నిలుస్తున్న లోకేశ్ నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు.

# అది ఏ ఐ వీడియో

## గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసిర్ అహ్మద్.

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.04**

ఓ మహిళతో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ వీడియో కాల్ మాట్లాడుతున్నట్లు వీడియో వైరలవుతోంది. దీనిపై ఆయన స్పందించారు. '20ఏళ్లుగా టిడిపి గెలవని చోట నేను ఎమ్మెల్యే అయ్యాను. దీన్ని తట్టుకోలేక నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఏ ఐ తో రూపొందించిన ఫేక్ వీడియోలను వైరల్ చేస్తున్నారు. మీకు (ఓ ఛానల్) ధైర్యముంటే ఈ వీడియో నిజమని నిరూపించండి. దీనిని వైరల్ చేస్తున్న ప్రతి ఒక్కరిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి' అని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# నరసరావుపేట ఆర్డీఓ కె.మధులతకు సన్మానం




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయం మరమ్మత్తులకు గురికావడంతో ఆర్డిఓ కె.మధులత పల్నాడు జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి రీ మోడలింగ్ చేయించి సుందర భవనంగా తీర్చిదిద్ది ఇటీవల పల్నాడు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ చేతుల మీదుగా ఆర్ డి ఓ కార్యాలయాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అందుకు గాను నేడు టీడీపీ, వైసీపీ, జాతీయ బిజెపి, జనసేన, సీపీఐ, సీపీఎం, వి సి కె, బీఎస్పీ, ఎంఐఎం తదితర పార్టీల నేతలు ఆర్ డి ఓ ను దుశాలువా తో ఘనంగా సత్కరించారు.

# వీర జవాన్ల కుటుంబలకు ఆగస్టు 15 లోగా ఇంటి పట్టాల మంజూరు

**-తహసిల్దార్ మేకా శ్రీనివాసరావు**





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 4**

మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ మరియు వీఆర్వోలు,రెవిన్యూ సమావేశంలో భాగంగా తహసిల్దార్ మేక శ్రీనివాసరావు అధ్యక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ,దేశ రక్షణకై పని చేసే ఆర్మీ సైనికులు యుద్ధంలో ఎవరైనా మరణించి ఉన్న వారి కుటుంబాలకు వార్ డెత్ క్రింద ఇళ్ల స్థలాలను కేటాయించే విధంగా,గుర్తించి కేటాయించిన లబ్ధిదారులను ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ గారి సమక్షంలో పట్టాలను మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు.సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు సంబంధించి మూడు అర్జీలు వచ్చాయని,అలాగే కౌలుదార్లుకు పంట సాగు హక్కు పత్రము(క్రాపు కల్టివేషన్ రైట్ కార్డ్) పొందుటకు మండల రెవెన్యూ పరిధిలో గల గ్రామల రెవెన్యూ అధికారులకు టార్గెట్లు నిర్దేశించామని, ప్రస్తుతం ఓసీ జనరల్ కేటగిరి కులాలకు సంబంధించి కూడా కౌలుదార్లకు కౌలు కార్డుల పై అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని తెలిపారు.ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పడని భూ యజమానులను గుర్తించి అర్హులైన వారిని గ్రీవెన్స్ నమోదు చేయించామని, రైతులు నీటి తీరువా బకాయిలను తక్షణమే చెల్లింపులు జరిపి ప్రభుత్వానికి సహాయ పడాలని వారన్నారు. ల్యాండ్ ఎక్విజేషన్ ఇంటి నివేశన స్థలాల విషయమై కొన్ని గ్రామాలలో మార్కెట్ రేట్లకు,గవర్నమెంట్ వారి ఇచ్చు రేట్లకు రైతులు సుముఖంగా లేరని,రేట్ల విషయమై పై అధికారులు సూచనల తరువాత రైతుల అభిప్రాయాల సేకరణ అనుమతులతో ల్యాండ్ ఎక్విజేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం రీ సర్వేలో భాగంగా కొన్ని గ్రామాలకు గ్రామ సభలు నిర్వహించి గ్రౌండ్ ట్రూథింగ్ చేయాల్సి ఉందన్నారు.కానీ సరియైన సర్వే ఎక్యుప్మెంట్ సమస్య ఉన్నందున పై అధికారులకు తెలపడం జరిగిందని,ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో డిటి శాంతా లక్ష్మి,సీనియర్ సహాయకులు ప్రసన్నకుమారి,గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# కారంపూడి గిరిజన సొసైటీ భూములకు రెక్కలు

## ఆన్లైన్ పేరుతో మాయాజాలం..వసూళ్ల దందా అధికారులు, అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పి భారీగా వసూళ్లు..?

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు: 4**

మేజర్ గ్రామపంచాయతీ కారంపూడిలోని వినుకొండ రోడ్డు నందు గల గిరిజన సొసైటీ భూములకు రెక్కలు వచ్చాయి. ఈ భూములను సాగు చేస్తున్న గిరిజన రైతులకు కొంతమంది నాయకులు అధికారులు, అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పి ఆన్లైన్ చేపిస్తామంటూ ఆన్ లైన్ మాయాజాలం పేరుతో అమాయక గిరిజనులను మోసం చేసి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. వాస్తవంగా గిరిజన సొసైటీ పేరు మీద ఉన్న భూములు అమ్మడానికి కొనడానికి అవకాశం లేదు. భూములను అమ్ముకునే విధంగా రాజమర్గంలో తమ భూములు అమ్ముకునే విధంగా చేస్తామంటూ ఆన్ లైన్ లో మార్పులు చేపిస్తామంటూ ఈ విధంగా కారంపూడిలో జోరుగా ప్రచారం జరుగుతుంది. యాభై వేల నుండి లక్ష యాభై వేల వరకు ఆన్ లైన్ లో మార్పులకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా 22 భూములు కూడా ఆన్ లైన్ లో మార్పులు చేపిస్తామని వసూళ్లకు పాల్పడుతున్న వైనం కారంపూడిలో కనబడుతుంది. సొసైటీ భూమిని సాగు చేసుకుంటున్న కొంతమంది రైతులు ఈ విధమైన మోసానికి గురవుతున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా కొంతమంది అమాయక ప్రజల నుండి ఎస్టీ కార్పొరేషన్ లోన్లు, ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని కూడా వసూలు చేస్తున్నట్లు సమాచారం. . ఇప్పటికైనా అధికారులు, అధికార పార్టీ నాయకులు అమాయక గిరిజనులను మోసం చేస్తున్న దళారుల పై చర్యలు తీసుకోవాలని గిరిజన రైతులు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా ఆన్లైన్ విషయంలో ఏమైనా మార్పులు చేర్పులు కావాలనుకునే వారు స్వయంగా కార్యాలయనికి వచ్చి అర్జీ సమర్పించాలని సమర్పించిన అర్జీ పూర్తిగా వాస్తవ అయితే ఆన్లైన్ లో చేర్పులు మార్పులు చేస్తామని తెలిపారు. కొంతమంది ఆన్ లైన్ లో పేర్లు మార్పిస్తామని రెవెన్యూ శాఖ పేరు చెప్పి డబ్బులు అడిగితే అటువంటి సమాచారాన్ని వెంటనే తనకు తెలియచేయాలని ప్రజలు కాని రైతులు కాని ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవలసిన అవసరం లేదని రెవెన్యూ శాఖకు సంబంధించిన పనులు ఏవైనా ఉంటే నేరుగా కార్యాలయానికి వచ్చి అర్జీలు సమర్పిస్తే మీ సమస్యలు పరిష్కరిస్తానని తహసీల్దార్ తెలిపారు.

# రూ. 5 లక్షల విలువైన చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.04**

సీఎం సహాయనిధి ద్వారా పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో సోమవారం ఇద్దరికీ రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుకను ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పేదలకు ఆరోగ్యపరంగా అండగా నిలుస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరంలో జీజీహెచ్ లో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామని,



అత్యవసర పరిస్థితుల్లో పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుకున్నప్పటికీ వారికి సీఎం రిలీఫ్ ద్వారా ఆదుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సుమారు రూ.4.50 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ సమయంలోనైనా వైద్యపరంగా తమను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

# 11వ రోజు శ్రీ కంచి కామాక్షమ్మ అమ్మ వారి శ్రావణ మాస పూజలు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు,4:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రావణమాసం 11వ రోజు శ్రీ బూరెల రామప్రసాద్-లలిత దంపతులు. శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూరెల అరుణకుమారి ఆధ్వర్యంలో కంచి కామాక్షమ్మ అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ అభిరామ్ అని అమ్మవారి భక్తుడు ఉన్నాడు. ధ్యానినిస్టులో ఉన్న సమయంలో మహారాజు గారు ఆ ప్రదేశానికి వస్తారు. ఆ సమయంలో ధ్యాననిస్టులో ఉన్న ఆ భక్తుడు రాజు చూడలేదు. మహారాజు గారికి నన్ను చూసి లెగవలేదని కోపం వచ్చింది. మహారాజు ధ్యాననిస్టులో ఉన్న ఆ భక్తున్ని తట్టి లేపి తిధి అడిగాడని,భక్తుడు పూర్ణిమ అని చెప్పాడనీ అరుణ కుమారి పేర్కొంది. కానీ ఆరోజు అమావాస్య. మహారాజు కు కోపం వచ్చి వెంటనే సభ ఏర్పాటు చేశాడు మహారాజు. అమ్మ తన బిడ్డను రక్షించుకోవడం కోసం తన చెవి కమ్మను విసిరి వేస్తుంది అంతటా వెలుగు నిండిపోయిందనీ, అమ్మ లీలలు ఎన్నెన్నో మరెన్నో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బి హేమ పద్మ, ఎం.నళిని,ఎండూరి సూర్యప్రభ, టి వాణి,దర్శి శశికళ, బొలిశెట్టి శ్రీలక్ష్మి,ఎం గృహలక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తుల పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం ఇవ్వాలి -ఎస్పీ సతీష్ కుమార్



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.04.**

గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు – పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, స్వయంగా పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ , ప్రతి ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను బలంగా హెచ్చరించారు. ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు. ప్రజలు ఎటువంటి భయాందోళన లేకుండా తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజల నుండి అందిన రాతపూర్వక ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు ప్రేరేపించి, చట్టపరంగా విచారణ జరిపి తగిన పరిష్కారం అందించాలన్నారు. పీజీఆర్ఎస్. ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, భూ వివాదాలు, ఇతర వివిధ సామాజిక సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిని అధికారుల దృష్టికి చేర్చి, త్వరిత పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు ఏ టి వి. రవి కుమార్ (ఎల్ అండ్ ఓ, ఇన్చార్జి అడ్మిన్), ఎ.హనుమంతు , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి , వెస్ట్ డిఎస్పీ అరవింద్ , పి జి ఆర్ ఎస్. సీఐ బిలాలుద్దీన్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌లో అందిన 91 రాక అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు

### అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

నరసరావుపేట కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 91 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు ప్రసాదానికి 310 యేండ్లు!

**భట్టిప్రోలు,పెన్ పవర్,ఆగస్టు4**

తిరుమల-తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుమల లడ్డూను ప్రసాదంగా ప్రవేశపెట్టి 310 సంవత్సరాలు పూర్తయినాయి.శ్రీ వేంకటేశ్వరుడికి లడ్డూలు సమర్పించే సంప్రదాయం 1715 లో ఈ తేదీన ప్రారంభమైనదని భట్టిప్రోలు స్థానిక శివాలయం అర్చకులు దండిభట్ల ఛాయానంద్ బాబు సోమవారం తెలిపారు.ఆనాటి నుండి నేటి వరకు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని భక్తులకు అందించటం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.



## పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు అందించడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారు

### తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తల్లులకు గర్భవతులకు వివరించాలి

### ఐసిడిఎస్ పిడి ఎం ఎస్ రాణి సిడిపిఓ ప్రసన్న విశ్వనాథ







**మచిలీపట్నం (పెన్ పవర్) ఆగష్టు 04**

పుట్టిన బిడ్డకు తల్లిపాలు వెంటనే అందించడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ అధికారులు పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మొవ్వ ఐసిడిఎస్ పరిధిలోని చల్లపల్లి ఘంటసాల మొవ్వ మండలాల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. తల్లిపాల వారోత్సవాలను మొవ్వ ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎస్ రాణి జ్యోతి ప్రజ్వల గావించి ప్రారంభించారు అనంతరం అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రతిరోజు వివిధ రూపాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడంతోపాటు తల్లులకు గర్భవతులకు కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాసరావు తో పాటు ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు శనివారం చల్లపల్లి మండల పరిధిలోని చల్లపల్లి లక్ష్మీపురం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోగల అన్ని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కిషోర్ బాలికలచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలను నటించి వాటికి నీళ్లు పోసి సంరక్షించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనెల 7 తేదీవరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లులకు గర్భవతులకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు తల్లిపాలు బిడ్డకు అందించటం ద్వారా కలుగు ఉపయోగాలను తెలపడం జరుగుతుందన్నారు బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటాడని తెలుపుతూ డబ్బా పాలు బిడ్డకు అందించడం మంచిది కాదు అన్నారు తల్లిపాలు అమృతం కన్నా మిన్నా అన్నారు. తల్లులు గ్రామాల్లోని పిల్లల తల్లులకు గర్భవతులకు కిషోర్ బాలికలకు బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం ద్వారా కలుగు ఉపయోగాలను వివరించడంతోపాటు బిడ్డకు తల్లిపాలు అందించేదముగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ ఆదిలక్ష్మి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఇన్సూరెన్స్ వర్కర్స్ 57వ ఫౌండేషన్ డే



**మచిలీపట్నం (పెన్ పవర్) ఆగష్టు 04:**

భారతీయ జీవిత బీమా సంస్థ నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్57వ ఫౌండేషన్ డే సందర్భంగా మచిలీపట్నం డివిజన్ అవనిగడ్డ భారతీయ జీవిత బీమా సంస్థ పరిధిలో ఎన్ఓఐడబ్ల్యూ జెండా దిమ్మ వద్ద జెండా ఎగురవేసిన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ దక్షిణ మండల కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ నోయి అనేది భారతదేశంలోని బీమా రంగ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేయబడిన ఒక యూనియన్ (నోయి). దీనిని నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ (నోయి) . బీమా రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వారి కుటుంబాలకు మద్దతుగా, వారి సంక్షేమం కోసం పని చేస్తుంది. ప్రధాన లక్ష్యాలు కార్యకలాపాలు సామాజిక మరియు ఆర్థిక సహాయం బీమా ఉద్యోగులకు ఆర్థికంగా కష్టాలు వచ్చినప్పుడు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సహాయం చేస్తుంది.

**విద్యా సహాయం:** బీమా ఉద్యోగుల పిల్లల చదువుల కోసం ప్రోత్సాహం అందిస్తుంది.

**ఆరోగ్య సేవలు:** వైద్య శిబిరాలు నిర్వహించడం, ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించడం వంటివి చేస్తుంది.

సాంస్కృతిక క్రీడా కార్యకలాపాలు: ఉద్యోగుల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి వివిధ సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

ఈ సంస్థ, బీమా ఉద్యోగుల సంఘం అయిన నోయి యొక్క సామాజిక విభాగం వంటిది. ఇది ఉద్యోగులకు మరియు వారి కుటుంబాలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తూ, వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తుంది.

నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ (నోయి) ఇది ఒక జాతీయ స్థాయి కార్మిక సంఘం. దీని ప్రధాన ఉద్దేశ్యం బీమా రంగంలో పనిచేసే ఉద్యోగుల హక్కులను ప్రయోజనాలను పరిరక్షించడం. ఈ సంస్థ అనేక సంవత్సరాలుగా ఉద్యోగుల తరపున ప్రభుత్వంతో మరియు బీమా కంపెనీలతో చర్చలు జరుపుతూ, వారి జీతాలు, పని పరిస్థితులు మరియు ఇతర ప్రయోజనాలను మెరుగుపరచడానికి కృషి చేస్తుంది. నోయి లో సభ్యులుగా ఉన్న ఉద్యోగుల నుండి వచ్చే విరాళాలు మరియు ఇతర ఆదాయ వనరుల ద్వారా నడుస్తుంది. యూనియన్ సభ్యులందరూ సంఘటితంగా పని చేస్తూ, బీమా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మరియు ఏజెంట్లు ఉద్యోగులు పాల్గొన్నట్లు సాంబశివరావు తెలియజేశారు.

## వైద్యులు దేవుడితో సమానం : యార్లగడ్డ

### రాజధాని అభివృద్ధిలో వైద్యులు భాగస్వాములు కావాలి





**గన్నవరం : పెన్ పవర్, ఆగస్ట్ 4**

దైవం మనిషికి ప్రాణం పోస్తే ఆ వ్యక్తి ప్రాణం పోకుండా కాపాడి పునర్ జీవితాన్ని ఇచ్చే శక్తి వైద్యులకు మాత్రమే ఉందని, అందుకే మన సమాజంలో వైద్యులను దైవం భావిస్తారని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని చిన్నఆవుటపల్లి గ్రామంలో గల పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల ఆవరణలో వారం రోజులపాటు జరిగే ఆరోగ్య అవగాహన ప్రదర్శన ను సోమవారం ఉదయం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యులు కేవలం డబ్బు సంపాదన కోసమే కాకుండా మానసిక తృప్తి కోసం పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎంతోమంది వైద్యులు పేద రోగులకు ఉచితంగా వైద్య సాయం చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. వైద్యులకు అనునిత్యం ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని వాటిని ధీటుగా ఎదుర్కొని రోగుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో వైద్యులు తమ వంతు సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో అధునాతన వసతులతో కూడిన వైద్యశాలలు అందుబాటులో లేకపోవడంతో రోగులు హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు తరలి వెళ్లి వైద్య చికిత్సలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ చదువుకుంటున్న వైద్య విద్యార్థులు ప్రపంచంలో మేటి రాజధానిగా నిలవబోతున్న అమరావతి ప్రాంతంలో వైద్యశాలలు ఏర్పాటు చేసి అమరావతిని మెడికల్ హబ్ గా చేసే ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నాలు చేయాలని కోరారు. ఏ వృత్తిలో అయినా గెలుపుకు దగ్గర దారులంటూ లేవన్న యార్లగడ్డ హార్డ్ వర్క్ ద్వారానే గెలుపు సాధ్యమని స్పష్టం చేశారు. 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సిద్ధార్థ అకాడమీ లాభాపేక్ష లేకుండా నేడు 20 విద్యాసంస్థలతో, ప్రతి ఏటా 26 వేల మంది విద్యార్థులకు విద్యను అందించటం అభినందనీయమన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాఠశాలలు, కళాశాలలను అకాడమీ తీసుకుని వాటికి పూర్వవైభం తీసుకురావటానికి కృషి చేయాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమని దీన్ని నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని అధ్యాపకులను విద్యార్థులను ఈ సందర్భంగా యార్లగడ్డ అభినందించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు మలినేని రాజయ్య మాట్లాడుతూ యార్లగడ్డ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్న యార్లగడ్డను ఏదైనా పని అడిగితే ఆపని పూర్తి అయ్యేవరకు ఫాలోఅప్ చేస్తారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ మేజర్ భీమేశ్వరరావు, డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కోశాధికారి సూర్రెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల ఏవో అనిల్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు,తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన ఆసాంతం తిలకించిన యార్లగడ్డ విద్యార్థులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారి కంచి శ్రీనివాసరావు (ఐ.పి.ఎస్) స్వయంగా పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలపై 106 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదుల్లో కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, ఆస్తి తగాదాలు, ఫైనాన్స్ మోసాలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయిఅని అన్నారు. ప్రతి ఫిర్యాదును ప్రాముఖ్యతతో తీసుకుని నిర్ణీత కాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల సర్ధతో వ్యవహరించాలని, ప్రజలకు న్యాయం జరగాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వచ్చిన కొన్ని ముఖ్యమైన ఫిర్యాదులు ఇలా ఉన్నాయి. నరసరావుపేట మండలం రావిపాడు కు చెందిన బాదుగున్నల ఆంజనేయులు హిమజా ఆటో కన్సల్టెన్సీ మరియు యూనిటీ ఫైనాన్స్ సంస్థలు తనకు అధిక వడ్డీతో డబ్బులు వసూలు చేసి, క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వకుండా వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన ఊర్లగుండ సాంబశివరావు ఫిర్యాదులో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి భారీ మొత్తం డబ్బులు తీసుకుని, మోసం చేసిన ముగ్గురు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దాచేపల్లి కు చెందిన షేక్ మహబున్నిసా తన ఇంటిని తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్న తర్వాత, ఫైనాన్స్ వ్యక్తి హసన్ భాష తాళం వేసి వేధిస్తున్నాడని పేర్కొన్నారు. వెల్దుర్తి మండలం కు చెందిన జక్కుల గాయత్రి లోన్ మంజూరు చేస్తామని నమ్మించి డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి కోటేశ్వరమ్మ సబ్సిడీ ట్రాక్టర్ విషయంలో షూరిటీ పెట్టిన వ్యక్తి తమను ఖాళీ చెక్కులతో బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలకు పోలీస్ సిబ్బంది పూర్తి సహకారంతో ఫిర్యాదులు రాయడంలో సహాయం అందించారు. అలాగే దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## చీరాల గడియార స్తంభం ఏర్పాటుకు స్థల పరిశీలన

**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 04**

చీరాల పట్టణ కేంద్రంలో గడియార స్తంభం నిర్మాణం కోసం సోమ వారం టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ అధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించారు. గతంలో ఉండే గడియార స్తంభం కాలక్రమాణ అది లేకపోవడంతో ప్రస్తుతం ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను గుర్తించి త్వరలో చీరాలలో గడియార స్తంభాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం విజయవంతం








**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

నరసరావుపేట పట్టణంలోని 27, 28, 29వ వార్డుల పరిధిలో ఆదివారం రాత్రి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం డా. అరవింద్ బాబు ఇంటింటికీ తిరిగి, ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎలా పొందాలో, వాటి ప్రయోజనాలేమిటో ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు ఆసక్తిగా స్వీకరించగా, ప్రభుత్వ పథకాలపై ఆసక్తిగా స్వీకరించగా, ప్రభుత్వ పథకాలపై సానుకూల స్పందనను వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలతో మమేకమవుతూ, సంక్షేమాన్ని అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఎప్పుడూ సిద్ధంగా ఉంది అని డా. అరవింద్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ నాగసరపు సుబ్బారాయ గుప్త, చంద్రశేఖర్,క్రాంతి, వెంకట్రావు తదితర టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.. మేయర్ రవీంద్ర




**పెన్ పవర్ , గుంటూరు, ఆగస్టు.04**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ వంటి వేదికలకు స్థానికంగా పరిష్కారం కాని తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు వస్తుంటారని, సదరు ఆర్జీలను ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దేశిత గడువులోగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర అధికారులకు తెలిపారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ ను అదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 20 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అదనపు కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో సూపరిండెంట్ ఆధ్వర్యంలో సిబ్బందిని కేటాయించి, ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా మొత్తం 31 ఫిర్యాదులు అందాయని, పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 6, అకౌంట్స్ విభాగానికి సంబందించి 3 ఫిర్యాదులు అందాయన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన ఆర్జీలను విభాగాల వారిగా విబజించి, సంబంధిత విభాగాదిపతులకి పంపి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ(ఇంచార్జి)లు రామారావు, సోమశేఖర్, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా నరసరావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా నేలపాటి శాంతకుమారి పదవీ బాధ్యతలు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

పల్నాడు జిల్లా నరసరావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా నేలపాటి శాంతకుమారి సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె పశ్చిమగోదావరి జిల్లా తణుకు ఐసిడిఎస్ ప్రాజెక్టులో గ్రేడ్-1 సూపర్వైజర్గా సేవలందిస్తూ, పదోన్నతిపై నరసరావుపేట సిడిపిఓగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్నాయని తెలిపారు. తల్లిపాలు శిశు ఆరోగ్యానికి అత్యంత అవసరమైనవని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. అలాగే, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకురాళ్ళు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించాలని, తల్లిపాల ప్రాచుర్యానికి ఉపయుక్తమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. తల్లిపాలు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు మూలస్థంభంగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.



# సూపర్ సిక్స్,మనల్ని గెలిపించిన హామీలు ఒక్కొటి అమలు చేస్తున్నారు -రాచకొండ లక్ష్మయ్య





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 04**

గత ప్రభుత్వపు ఆర్థిక అరాచకం వలన 14 నెలల కాలం పట్టింది కానీ దాదాపు అన్ని గ్రౌండ్ అయ్యాయి.

**మొదటి హామీ 20 లక్షల ఉద్యోగాలు...:** మొదట సంవత్సరం లోనే 16 వేల పోస్టులతో మెగా డిఎస్సీ నిర్వహించడం గ్రూప్ 2 నిర్వహణ కానిస్టేబుల్ ఉద్యోగాల అడ్డంకులు తొలగింపు, ప్రైయివేట్ రంగంలో 6,5 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనతో మొదటి హామీ 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయవంతం గా కొనసాగుతుంది.

**తల్లికి వందనం...:** ఎదో ఒక బిడ్డని చదివించుకోండి అనే గత ప్రభుత్వపు విధానాన్ని ప్రక్కన పెట్టి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందిని చదివించుకోండి అంటూ 67,27,164 మంది విద్యార్థుల చదువుకు హామీని ఇస్తూ 42,69,459 తల్లుల అకౌంట్స్ లోకి 10,090 కోట్లు జమ చేయడం జరిగింది రాష్టం లోని తల్లులందరికి సంతృప్తిని ఇచ్చిన స్కీమ్ ఇది

**అన్నదాత సుఖీభవ...:** రైతు వెన్నుదన్నుగా ఉండాలనే గొప్ప ఉద్దేశంతో సంవత్సరానికి రూ 20,000 రైతులకు అందించాలనే రూపొందించిన పథకం ఈ పథకాన్ని నిన్న రైతుల మధ్య గౌరవ పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మొదలుపెట్టి 46,85 838 మంది రైతుల అకౌంట్లో కి మొదటి విడతగా ప్రతి రైతుకు రూ 7000 లెక్కన 3715 కోట్లని జమ చేసారు మిగిలిన రెండు విడతల్లో 13 వేలు కూడా జమ చేస్తారు

**ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు...:** దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని గత సంవత్సరం దీపావళి రోజున గౌరవ పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ స్కీమ్ ద్వారా లబ్ధి పొందుతున్నారు

**మహిళలకు ఉచిత ప్రయాణం...:** స్రీ శక్తి పేరుతో రాష్ట్రంలో ఉన్న సుమారు 2,5 కోట్ల మంది మహిళలకు ప్రయోజనం కలిగేలా రాష్ట్రం అంతటా ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఈ ఆగస్ట్ 15 న ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం ఈ స్కీమ్ కూడా మరో 12 రోజులలో అమల్లోకి రాబోతుంది.

**ప్రతి మహిళకు నెలకు 1500..:** ఆడబిడ్డ నిధి పథకం పేరుతో 18,59 సంవత్సరాల మహిళకు నెలకు 1500 ఇచ్చేలా ఈ పథకాన్ని రూపొందించారు గత ప్రభుత్వపు ఆర్థిక వినాశనం వలన ఈ పథకాన్ని ప్రారంభించడం కాస్త లేట్ కావచ్చు గానీ తప్పకుండా అమల్లోకి వచ్చి తీరుతుంది గౌరవ పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారంటే చేస్తాడంతే ఇవే కాకుండా. సామాజిక పెన్షన్ల పెంపూ అన్నా క్యాంటీన్లు రన్ అవుతున్నాయి. ఉచిత ఇసుక అందుబాటులో తెచ్చారు. మత్స్యకారులకి 20,000 వేసాడు, చేనేత కి ఉచిత విద్యుత్ చెత్త నాల పన్ను రద్దు అర్చకులకు జీతాలు,,10,000 నుంచి 15,000 వేలకు పెంపు ఇమామ్ మౌజన్ లకు 15,000 ఇతర దేశాలలో చదువుకునే విద్యార్థులకు 15 లక్షల సాయం ఈ ఏడాది నుంచి హజ్ యాత్రికులకు ఒక లక్ష రూపాయల సబ్సిడీ రాసుకుంటూ పోతే చేసినవి మొత్తం 142 జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# వైసీపీ రాక్షస పాలనకు ముగింపు

### - బీజేపీ సారథ్యం యాత్రలో ఎమ్మెల్యే చదలవాడ








**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

నరసరావుపేట పట్టణంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ నేతృత్వంలో సోమవారం జరిగిన సారథ్యం యాత్ర కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ – గతంలో వైసీపీ రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి పొందారు అని అన్నారు. ఇది ప్రజల చైతన్యం విజయంఅని పేర్కొన్నారు. రాష్ట్రానికి విముక్తి లభించి సంవత్సరం పూర్తవుతున్న ఈ సమయంలో, అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు. అలాగే దేశంలో మూడు గొప్ప నాయకుల్ని ప్రజలు గర్వంతో చూస్తున్నారని, వారు భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని తెలిపారు. ఈ ముగ్గురు నాయకుల నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలు అమలవుతున్నాయనీ, ప్రతి ఒక్కరికి సంక్షేమం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ తాను రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత సారథ్యం యాత్ర ప్రారంభించానని తెలిపారు. యాత్రలో భాగంగా పల్నాడు జిల్లాలో పర్యటిస్తూ కార్యకర్తలతో సమావేశాలు చాయ్ పే చర్చల ద్వారా ప్రజాభిప్రాయాలు తెలుసుకుంటాం అన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన, మహానుభావుల స్మరణ వంటివి చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంలో పల్నాడు గర్వకారణమైన మహాకవి గుర్రం జాషువా ని స్మరించడం జరిగింది. యాత్ర ద్వారా కార్యకర్తల్లో ఉత్సాహం నింపడమే కాకుండా, ప్రజల నాడిని అర్థం చేసుకునే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.

# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు

### - కమిషనర్ పులి శ్రీనివాసులు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 04**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ, నల్లకుంట, ఎన్జీఓ కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, చుట్టగుంట జంక్షన్ వద్ద రోడ్, డ్రైన్ ఆక్రమణలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి పని నిర్దేశిత గడువు మేరకు పూరి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏఈల వారీగా రోడ్లపై ప్యాచ్ వర్క్ లను చేపట్టాలని, హౌసింగ్ బోర్డ్ కాలనీ మామిడి గార్డెన్స్ దగ్గర ఔట్ ఫాల్ డ్రైన్ పై నూతన కల్వర్ట్ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని డిఈఈని ఆదేశించారు. ఏఈల పరిధిలో ప్రతి రోజు త్రాగునీటి సరఫరా జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా శ్యాంపిల్స్ తీసి ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అనంతరం చుట్టగుంట సెంటర్ లో రోడ్, డ్రైన్ ఆక్రమణలు పరిశీలించి, 2 రోజుల్లో ఆక్రమణలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆక్రమణల వలన ట్రాఫిక్ సమస్యతో పాటు డ్రైన్లలో మురుగుపారుదలకు అడ్డుగా ఉంటుందన్నారు. ఆక్రమణలను ఎట్టి పరిస్తితుల్లో ఉపేక్షించ వద్దని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, ఎస్ఎస్ రాజేష్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నిరసన కార్యక్రమం





**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 04**

స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన తెలిపారు. యాప్స్ బారం,ఆన్లైన్ వర్క్,ఎఫ్అర్ఎస్ చేయలేక అనారోగ్యాలు బారిన పడుతున్న అంగన్వాడీలు, పనిచేయని ఫోన్స్ తిరిగి ప్రాజెక్టు ఆఫీసులో ఇచ్చి ప్రాజెక్ట్ ఆఫీస్ సిఐటియు నాయకులు వసంతరావు ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద ఫోన్లో తిప్పి ఇచ్చివేస్తూ ఫోన్లతో నిరసన తెలిపినా అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీలకు అనేక రకాల యాప్స్ తీసుకొొచ్చి పని భారం పెంచారు,ఇప్పుడు ఆగస్టు 1 తేదీ నుండి లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్ చేయాలని కొత్త నిబంధన వల్ల ఫోన్స్ పనిచేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు,యాప్లో పనిచేయకపోతే మెమొలు ఇస్తామని బెదిరిస్తున్నారు.దీనితోటి రాష్ట్రంలో చాలాచోట్ల పని ఒత్తిడి వల్ల అనారోగ్యాలుతో అంగన్వాడీలు హాస్పటల్లో చేరుతున్న పరిస్థితి,ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాప్ లు అని కలిపి ఒక యాప్ గా తీసుకొస్తామని హామీలుస్తూ,కొత్త ఫోన్లు ఇస్తామని ప్రతినెలా చెప్తూ వచ్చారు,గత్యంతర లేని పరిస్థితుల్లో పనిచేయని ఫోన్లను తిరిగి ప్రాజెక్ట్ ఆఫీసుల్లో అందజేస్తున్నాము, ప్రభుత్వం వెంటనే 5 జీ తో కూడిన నూతన ఫోన్లు ఇవ్వాలని, ఆన్లైన్ పని బారాని తగ్గించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా గ్రాడ్యుటి లో ఉన్న లోపాలు సవరించాలని,వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీలో భాగంగా వెంటనే వేతనాలు పెంచి అమలుచేయాలని లేని నేపథ్యంలో గతంలో నిర్వహించిన 42 రోజుల చారిత్రాత్మక సమ్మెలాగా మరో పోరాటానికి అంగన్వాడీల సిద్ధమవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలిజిబెత్ రేఖ బ్యూలా బుల్లమ్మాయి ప్రమీల పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మీకోసం లక్ష్యం

### మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు

### కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 4**

ప్రజలు అర్జీల రూపంలో తెలియజేస్తున్న సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయడమే మీకోసం ప్రధాన లక్ష్యమని కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా మండల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో అందజేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు .ప్రజలు అందజేస్తున్న అర్జీలను పరిశీలించి వాటిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తాసిల్దార్ తెలిపారు. రెవెన్యూ శాఖ సంబంధించిన సమస్యలను తమ సిబ్బందితో కలిసి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ,అలాగే ఇతర శాఖలకు సంబంధించి అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు అందజేసి వాటి పరిష్కారాన్ని కృషి చేయవలసిందిగా కోరుతున్నట్లుగా ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఆదేశాల మేరకు ప్రతి సోమవారం తమ కార్యాలయంలో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కాగా ఈ నెల 4వ తేదీ సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు అందాయని ఆమె తెలిపారు. మీకోసం కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొగుళ్లూరు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ హరేరామ్





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 04**

మండలం పరిధిలోని మొగుళ్లూరు గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను ఎం.ఈ.ఓ హరి రామ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన జరుగుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థుల యొక్క హాజర పట్టిలను, స్టాకు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెడుతున్నారో లేదో పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని స్వీకరించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని భోజనం తయారు చేసే కాంట్రాక్టర్లకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు పాఠశాల అధ్యాపకులు, కుకింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలి

## -జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ






**మచిలీపట్నం (పెన్ పవర్ ) ఆగస్టు 04**

ఆగస్టు 15న నిర్వహించబోయే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు కవాతు మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ కార్యక్రమం రోజున వారికి అందించే ప్రశంస పత్రాల విషయంలో గందరగోళాన్ని నిరోధించేందుకు ముందుగానే వారు సిద్ధంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అభివృద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లా సాధించిన ప్రగతిని వివరించేలా కూడా స్టాల్ ను ఏర్పాటు చేయాలని సిపిఓ కు సూచించారు. దేశభక్తిని చాటే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అదేవిధంగా ఈ సారి విద్యార్థులను కవాతులో భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమానికి ఎలాంటి అవరోధం కలగకుండా రెయిన్



ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్నాక్స్, తాగునీరు అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ కే స్వాతి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, మెప్మా, డ్వామా, ఐసిడిఎస్, డి ఆర్ డి ఏ పీడీలు సాయిబాబు, ఎన్ వి శివప్రసాద్, ఎం ఎన్ రాణి, హరిహరనాథ్, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, డీఈవో రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షేక్ షాహిద్ బాబు, సిపిఓ ఎస్ భీమరాజు, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులు నాగరాజ, చిన్న నరసింహులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం


### జిల్లా గవర్నర్ ఆంజనేయులు

### చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ముమ్మనేని నాని అట్టహాసంగా ప్రమాణస్వీకారం



**మచిలీపట్నం (పెన్ పవర్) ఆగస్టు 05**

సేవా కార్యక్రమాల నిర్వహణలో మేటిగా చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా గవర్నర్ వివిపిఎస్. ఆంజనేయులు, పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ దామెర్ల శ్రీశాంతిలు అన్నారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక శారదా గ్రాండియర్ ఫంక్షన్ హాలులో అట్టహాసంగా జరిగింది. క్లబ్ అధ్యక్షునిగా ఉపసర్పంచ్ ముమ్మనేని నాని అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించగా, కార్యదర్శిగా వరదా హరిగోపాల్, కోశాధికారిగా నర్రా సాయిబాబులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అతిధులు మాట్లాడుతూ, చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవల్లో వారికి వారే సాటి అని అభినందించారు. జిల్లా క్లబ్ ఏ కార్యక్రమం ఇచ్చినా విజయవంతంగా పూర్తిచేస్తారనీ, ఆదర్శవంతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ఉపసర్పంచ్ గా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసే ముమ్మనేని నాని లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికకావటం అభినందనీయమనీ, జిల్లాలో బెస్ట్ ప్రెసిడెంట్ గా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన నాని మాట్లాడుతూ, తోటి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో అందరూ మెచ్చేరీతిలో, ఆదర్శవంతంగా సేవలందిస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా ప్రతినిధులు సిహెచ్, శ్రీనివాసరెడ్డి, మద్దినేని చక్రధర్, కొర్రకూటి శ్యామ్ ప్రసాద్, డాక్టర్ యర్రంరెడ్డి గాంధీ, డాక్టర్ యక్కటి సుధాకర్ బాబు, జడ్ సి మోపిదేవి వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.రాజేశ్వరరావు, ముత్యప్రసాద్, గత అధ్యక్ష కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి ప్రసాద్, ఐవీఎం డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్, పారిశ్రామికవేత్తలు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోనేరు మారుతీప్రసాద్, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పిఎస్వి. సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, రైతునేత వీరమాచనేని భవానీప్రసాద్, ఏఎంసి చైర్మన్లు తోట కనకదుర్గ, దోనెపూడి శివరామయ్య, డీసీ చైర్మన్లు నిడమానూరి దిలీప్ కుమార్, అయినపూడి భానుప్రకాష్, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, డీటీ శ్రీలత, ఎల్ ఐసి బీఎం ఆకుల హరిప్రసాద్, ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, కోనేరు బలరాం, రావి నాగేశ్వరరావు, హనుమనుల సురేంద్రనాథ్ బెనర్జీ, అడ్డాడ ప్రసాద్ బాబు, ఆకుల స్వభూప్రసాద్, దాసి సీతారామరాజు, బోలెం రామారావు, అడపా రాంబాబు, పీవీ.మాధవేంద్రరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్.జి.ఏ. భాషా, టి.సాంబశివరావు, ఏఎల్ఆర్ కె.ప్రసాద్, పరిసి జలంధర్ కుమార్, ఉప్పల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ముమ్మనేని నానికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వార్డు సభ్యులు అంబటి భువనేశ్వరరావు, బళ్ళా వాసు, మిత్రబృందం వేముల హరికృష్ణ, మోర్ల శివ, బుల్లా కిషోర్, జన్ను నాంచారయ్య, వివిధవర్గాల ప్రముకులు, ప్రజలు పెద్దఎత్తున పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు పేద విద్యార్థులకు నాని రూ.5 వేలు చొప్పున సాయంగా అందచేశారు. నూతనంగా పెదకళ్లేపల్లి లయన్స్ క్లబ్ శాఖను ఏర్పాటుచేశారు. అధ్యక్షునిగా గొర్రెపాటి రమేష్ చంద్ర ఎన్నికకాగా, ఆయనచేత ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా గవర్నర్ ప్రకటించారు.




# స్మశాన వాటికకు భూమి పూజ చేసిన సర్పంచ్ పుష్పలత



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 4**

కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల సర్పంచ్ పుష్పలత( శివరావు) సోమవారం రూ. 15లక్షల హిందూ స్మశానవాటిక నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందువుల స్మశానవాటిక సరిగా లేకపోవడంతో.. కర్మ, కాండాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం గమనించి.. రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య ద్వారా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి దృష్టికి తీసుకెళ్లాము. దీంతో మాచర్ల శాసనసభ్యులు స్పందించి రూ. 15లక్షల నిధులను వెంటనే కేటాయించారు. స్మశానవాటిక నిర్మాణం పనులను ఇప్పటినుండి చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. దీంతో ఒప్పిచర్ల గ్రామ ప్రజలు శాసనసభ్యులకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు, కార్యకర్తలు పాలుగోన్నారు.

# చీరాలకు 'ఉత్తమ సహకార' పురస్కారం




**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 04**

విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఫంక్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ 62వ వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా చీరాల పీఏసీఎస్ ఉత్తమ అవార్డును గెలుచుకుంది. వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా పీఏసీఎస్ ఛైర్మన్ కోటి మోహన్ యాదవ్ పురస్కారాన్ని అందుకున్నారు.